# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
1 నవంబర్
2025




# ఉక్కు మనిషి పేరు మర్చిన కాంగ్రెస్

**సర్దార్ పటేల్ వారసత్వాన్ని వక్రీకరించిన కాంగ్రెస్**

**కాంగ్రెస్కు కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యం**

**పటేల్ చూపిన దారిలో వికసిత భారత్**

**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు**

**ఖమ్మంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు**

**పటేల్ స్టేడియం నుండి ట్యాంక్ బండ్ వరకు ర్యాలీ**








**ఖమ్మం, అక్టోబర్ 31(నినాదం):** దేశాన్ని ఏకం చేసిన పటేల్‌ను కాంగ్రెస్ చరిత్రలో అణగదొక్కింది , స్వాతంత్ర్యానంతరం ఆయనకు తగిన గౌరవం ఇవ్వకుండా, కుటుంబపరమైన రాజకీయాల పట్లే కాంగ్రెస్ దృష్టి పెట్టిందనీ బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియం నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు ఐక్యతా ర్యాలీని నిర్వహించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ పటేల్ లేకపోతే హైదరాబాద్ భారత్‌లో విలీనం కాలేదు. కానీ కాంగ్రెస్ అతని పేరును కూడా చెప్పటానికి సంకోచించింది. బీజేపీ అధికారంలోకి రాకపోయి ఉంటే, పటేల్ విగ్రహం కూడా కట్టబడేది కాదు," అని విమర్శించారు. పటేల్ చరిత్రను తిరిగి వెలుగులోకి తెచ్చిన బీజేపీ, ఆయన విలువలను కాపాడడమే తమ కర్తవ్యం అని వారన్నారు.దేశాన్ని ఏకం చేసిన పటేల్‌ను చరిత్ర పుస్తకాల చివరి పేజీల్లో నెట్టేసింది కాంగ్రెస్. స్వాతంత్ర్యం తర్వాత ఆయనకు తగిన గౌరవం ఇవ్వకుండా, ఒక కుటుంబానికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చింది. పటేల్ దృష్టి, దృఢసంకల్పం లేకపోయి ఉంటే ఈ దేశం నేడు ఒకే జెండా కింద నిలబడేది కాదు" అని వ్యాఖ్యానించారు.దేశం ఐక్యతకు ప్రతీక అయిన పటేల్ విగ్రహాన్ని కట్టింది బీజేపీ ప్రభుత్వం. కానీ కాంగ్రెస్ పాలనలో ఆయన పేరుతో ఒక్క స్మారక చిహ్నం కూడా కట్టలేదు. చరిత్రను వక్రీకరించే పార్టీగా కాంగ్రెస్ మిగిలిపోయింది," అని ఆరోపించారు.కాంగ్రెస్ చరిత్రలో పటేల్ పాత్రను కావాలనే నీరుగార్చింది. కారణం, ఆయన నిర్ణయాత్మక ధోరణి, గాంధీ తర్వాత ఆయనకు ఉన్న ప్రజాదరణ, పార్టీ అంతర్గత రాజకీయాల్లో ఆయనకున్న స్థానం కాంగ్రెస్ కుటుంబానికి అసౌకర్యంగా మారిందని వారు ఆరోపిస్తున్నారు. పటేల్ చూపిన ఐక్యత మార్గమే నేటి వికసిత భారత్‌కు మార్గదర్శనం చేస్తోందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఐక్యత అనేది కేవలం నినాదం కాదు అది త్యాగం, సంకల్పం, నిబద్ధత ఫలితం. నేటి ప్రభుత్వం అదే దారిలో నడుస్తూ, ప్రజల కలలను సాకారం చేసేందుకు మౌలిక వసతులు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలతో బలమైన ప్రజాస్వామ్యానికి పునాది వేసింది ఆయనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, వీరవెల్లి రాజేష్, రవి రాథోడ్ ,నకరికంటి వీరభద్రం, గంటేల విద్యాసాగర్ , మందడపు సుబ్బారావు , దొడ్డా అరుణ, దుద్దుకూరు వెంకటేశ్వరరావు, మందార ప్రభాకర్ రెడ్డి, జ్వాలా నరసింహారావు గౌడ్, ఆర్వీఎస్ యాదవ్, రజినీ రెడ్డి, నెల్లూరు బెనర్జీ, మంద సరస్వతి, బోయినపల్లి చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి , రామ్ శెట్టి నాగేశ్వరావు, కొంచెం కృష్ణారావు, రవి గౌడ్, సైదేశ్వర రావు, బోయినపల్లి సురేష్, జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్**



**సిద్దిపేట (నంగునూర్) అక్టోబర్ 31 (నినాదం):** మొంథా తుఫాను ప్రభావంతో నంగునూరు మండలంలో అధిక వర్షపాతం నమోదయిందని దానివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో నంగునూరు మండలంలో అధిక వర్షపాతం నమోదయిందని దానివల్ల నంగునూరు మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని వరి పంట పత్తి మొక్కజొన్న వివిధ రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం అధికారులతో పంట నష్టం అంచనా వేసి తక్షణమే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కార్మికుల గుండెల్లో ఎల్లవేళలా
# చిరస్థాయిగా ఏఐటియుసి

**సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్**




**జవహర్ నగర్, అక్టోబర్ 31 (నినాదం):** కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా ఏఐటియుసి నిలుస్తుందని వారి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్నారని సిపిఐ మేడ్చల్ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్ అన్నారు. ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భవన నిర్మాణ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం కార్మికులు పార్టీ నాయకుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక కార్మికుల జీవితాలను చీకట్లోకి నెట్టివేయాలని ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. శ్రమ శక్తి ఎన్ఐటీలు 2026 పేరుతో నూతన జాతీయ కార్మిక చట్టాలను తీసుకురావాలని చూస్తున్న కేంద్రాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వరూప నాయక్, సత్యం, జయమ్మ, మల్లిక, లింగం, అనిల్, శ్రీశైలం, మహేష్, బాబు గౌడ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**మహా ముత్తారం అక్టోబర్ 31,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ఏమనపల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పిలుమర్రి సంపత్ బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఆయన నివాసంలో పుట్ట మధుకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ మార్క రాము గౌడ్, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, కాటారం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, గంట కొండారెడ్డి, శ్రీపతి సురేష్, చీకట్ల లింగయ్య, బాలాజీ, వెంకటయ్య, ధరం సింగ్, తోపాటు పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

**ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి**

**నివాళులర్పించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, అక్టోబర్ 31(నినాదం) :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరా చౌక్ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గరీబీ హటావో నినాదంతో దేశంలో ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలని ఆనాడే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ పథకం కొనసాగుతుందని అన్నారు. దేశ సమైక్యత కోసం పాటు పడిన ఇందిరాగాంధీ కొన్ని దుష్ట శక్తులకు బలి కావలసి వచ్చిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్దులమై పని చేయాలని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కొరివి అరుణ్ కుమార్,పులి ఆంజనేయులు గౌడ్,చర్ల పద్మ,ఎండి చాంద్,బొబ్బిలి విక్టర్,దండి రవీందర్,అహ్మద్ అలీ,అష్రాఫ్,వంగల విద్యా సాగర్,చింతల కిషన్,రాజిరెడ్డి,షబానా మహమ్మద్,జ్యోతిరెడ్డి,బషీర్,భారీ,హసీనా,శిల్ప తదితరులు పాల్గొన్నారు.



## రికార్డ్ అసిస్టెంట్ షేక్ రహ్మాత్ అలీ పదవీ విరమణ

**ఘనంగా వీడ్కోలు చెప్పన జిల్లా సమాచార శాఖ సిబ్బంది**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్31,(నినాదం):** జిల్లా కలెక్టరేట్ మిని సమావేశ మందిరంలో శుక్రవారం రికార్డ్ అసిస్టెంట్ షేక్ రహ్మాత్ అలీ పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమానికి డిపిఆర్ఓ స్వర్ణలత, నాగాంజలి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమాచార శాఖ వారు షేక్ రహమత్ ఆలీ సేవలను గుర్తు చేస్తూ వారి నిబద్ధత, నిస్వార్ధత, విధుల పట్ల వారు నిర్వహించిన బాధ్యతలు శ్లాఘనీయం అన్నారు. అలాగే, వారి శేష జీవితం ఆరోగ్యంగా ప్రశాంతంగ సాగిపోవాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. షేక్ రహమత్ అలీ స్పందిస్తూ డిపార్ట్మెంట్ లో అనేక జిల్లాలలో సేవలు చేసే అవకాశం అనేది అదృష్టంగా భావిస్తున్నానని, ఇందుకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, షేక్ రహమత్ అలీని పలువురు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా దేవత సుధాకర్ గజల్ ఆలాపన ఆకర్షించింది. ఇందులో డిపిఆర్ఓ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు, పాత్రికేయులు, షేక్ రహమత్ అలీ కుటుంబ సభ్యులు మిత్రులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**

**కల్వట్ల వద్ద హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించాలి**

**అంబేద్కర్ సంఘం నాయకులు చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి అక్టోబర్ 31 (నినాదం) :** ఈ నెల 29వ తేదీన బుధవారం సాయంత్రం మొంథా తుఫాన్ కారణం వల్ల హుస్నాబాద్ ప్రాంతంలో ఒక రోజంతా ఎడతెరిపి లేకుండా వర్షం కురవడం మూలంగా లోతట్టు ప్రాంతాలల్లో వరద ప్రవాహానికి కొట్టుకపోయి అతలాకుతలమైన సందర్భంలో భీమదేవరపల్లి మండలానికి చెందిన ఇసంపెల్లి ప్రణయ్ కల్పన భార్య భర్తలు మొత్కులపల్లి వాగు వద్ద బైకుపై వెళుతున్న దంపతులు వాగులో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయారు మరొక వ్యక్తి మల్లంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి రామకృష్ణ అనే యువకుడు నాలుగు నెలల క్రితం వివాహం అయింది. వీరు ముగ్గురు కూడా దళిత కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం వల్ల ఈ ప్రాంతంలో అందరి మనసులను కలచివేసింది.. ఈ ఇరువురి కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకొని 50 లక్షల రూపాయలు ఇరు కుటుంబాలకు ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ, ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ రెండు మూడు రోజులను పట్టిన ఒక నిర్ణయానికి రావాలని చెప్తూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఇలాంటి మరణాలు పునారావృతం కాకుండా వాగుల వద్ద హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మాణం చేపట్టాలని, ప్రభుత్వం సంబంధిత అధికారులకు సమీక్షల ద్వారా ఆదేశాలు జారీ చేయాలని, మరొకసారి ప్రాణనష్టం జరగకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలని, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమకంటి దయాకర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్, జేఏసీ భీమదేవరపల్లి కన్వీనర్ డ్యాగల సారయ్య, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, వేముల జగదీష్ బీసీ సంఘ నాయకులు, ఎనగందుల లక్ష్మీనారాయణ, రేణుకుంట్ల బిక్షపతి, అంబాల చక్రపాణి, టేకుల కుమార్, స్వామి, రాజశేఖర్, నగేష్, సుధాకర్ సంపత్, పోలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

**జవహర్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ ఇంద్రారెడ్డి**



**జవహర్ నగర్, అక్టోబర్ 31 (నినాదం):** నేర రహిత సమాజ నిర్మాణంలో పోలీసుల పాత్ర కీలకమని ప్రాణాలకు తెగించి సంఘ విద్రోహక శక్తులపై పోరాటం చేయడంతోనే శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని జవహర్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ ఇంద్రారెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ఇంద్రారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసుల పాత్ర మరువలేమని, వారి ధైర్యసహసాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఫైరింగ్ కట్ట వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. పోలీసుల సేవలు వెలకట్టలేమని వారిని సగౌరవంగా గౌరవించడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు అంజయ్య తదితరులు పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి







**భీమదేవరపల్లి అక్టోబర్ 31 (నినాదం) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని కొత్తపల్లి శివారులో గురువారం రాత్రి ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని డీసీఎం వ్యాన్ ఢీకొని ముగ్గురు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కురివి మండలం సుడన్ పల్లి కి చెందిన నాగలక్ష్మికి సిద్దిపేట జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన భాస్కర్ ఈనెల 29న పెళ్లి జరిగింది. మరుసటి రోజు గురువారం మరు పెళ్లికి వీరి కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి బొలెరో వాహనంలో వెంకటాపురం వెళ్లి సుడన్ పల్లికి వెళ్తుండగా మధ్యలో భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి శివారులో మూత్ర విసర్జన కొరకు వాహనాన్ని రోడ్డు పక్కన ఆపుకొని ఉండగా రాత్రి సమయంలో ఎల్కతుర్తి వైపు వెళ్లే బోర్వెల్ డీసీఎం అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి బొలెరో వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రోడ్డ బోయిన స్వప్న 16, శ్రీనాథ్ 6 కలమ్మ 55 మృతి చెందారు. అనసూయ అక్షయ మారుతి రమాదేవి దేవేందర్ నవలోక్ రిత్విక్ సరోజన కార్తీక్ లకు గాయాలు అయి వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శ్రీరామ్ రాజు గార్డియన్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ప్రమాదానికి కారణమైన డిసిఎం వ్యాన్ నడిపిన డ్రైవర్ గడ్డం నాగరాజు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రొడ్డబోయిన శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై ఎం రాజు తెలిపారు.

# రెండు వాహనాలు ఢీ

**భార్య భర్తలకు తీవ్రగాయాలు పరిస్థితి విషమం**



**వికారాబాద్, అక్టోబర్ 31(నినాదం ):** రెక్కాడితే కానీ డొక్కనిండని నిరుపేద భార్య భర్తలలు ఎదురు ఎదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీ కొన్న సంఘటన శుక్రవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కేంద్రం సమీపంలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మండల పరిధిలోని మీనపల్లి కలాన్ కు చెందిన చాకలి శ్రీనివాస్, ఆయన భార్య కావేరి నిత్యం బైకు పై పనులకు ఇతర ప్రాంతానికి వెళతారు. శుక్రవారం కూడా గ్రామర్ బైక్ పై గ్రామం నుండి నవాబుపేట వైపు వస్తున్నారు. నవాబుపేట నుండి మీనపల్లి కలాన్ వైపు వెళుతున్న బులోరా బైక్ ను బలంగా ఢీ కొనడంతో బైకు పై వెళుతున్న భార్య భర్తలు తీవ్ర గాయలకు గురైయ్యారు. ఇద్దరి కాళ్ళు రెండు స్థాలాల్లో విరిగి పోయాయి. శ్రీనివాస్ కాలు పాదం పై భాగం నుజ్జు నిజ్జు అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఘటన స్థాలానికి చేరుకుని గాయాలకు గురైన వారిని ఆపత్రికి తరలించారు. భార్య భర్తల ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు ప్రమాదానికి గురైనా వాహానాలను స్వాదీనం చేసు సుకున్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి

**కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను పిఎసి ఛైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోనీ స్టాలిన్ నగర్ కాలనీలో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలసి కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీ వాసులు కాలనీలో గల పలు సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం జరిగినదన్నారు. స్టాలిన్ నగర్ కాలనీలో తలెత్తినటువంటి సమస్యలను స్వయంగా వెళ్లి పర్యటించి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని, కొన్ని సమస్యలు అక్కడ్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. విడతల వారిగా త్వరలోనే అని సమస్యలను పరిష్కరిస్తామని, డ్రైనేజీ, మంజీర మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని అన్నారు. డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్



డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ నాయక్, స్టాలిన్ నగర్ కాలనీ అధ్యక్షులు వెంకటేష్, స్థానిక నాయకులు హనుమంత్ రావు, మోహిన్, నరేష్, శ్యామల, రఘు, శ్రీను , నర్సప్ప, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 1 నవంబర్ 2025



## నవీన్ యాదవ్ గెలుపు కొరకు ప్రచారంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్

**ఖమ్మం, అక్టోబర్31(నినాదం) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగిన నవీన్ యాదవ్ గెలుపును ఆకాంక్షిస్తూ శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ జూబ్లీహిల్స్ పరిధిలోని ఫుట్ పాత్ పైఉండే షాపులతోపాటు, బోరబండ, నందానగర్, ఎర్రగడ్డ, యూసుఫ్ గూడ, రహమత్ నగర్, శ్రీ నగర్ కాలనీ లోని ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేయాలని, నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. అంతకు ముందు ఖమ్మం జిల్లా కు చెందిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వ రరావు, పశు సంవర్ధక శాఖ మాత్యులు వాకాటి శ్రీహరి, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణా రావు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రచారం చేసే నాయకులకు దిశా నిర్దేశం సూచించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు సునాయాసమని, ఇక్కడ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు, వారి తండ్రిగారైన చిన్న శ్రీశైలం గారికి ఉన్న సత్సంబంధాలు వల్ల గెలుపు నల్లేరుపై నడక లాగా ఉందని తెలిపారు. నవీన్ యాదవ్ ఎలాగైనా గెలుస్తారని



ఊహించిన ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేక సిట్టింగ్ స్థానాన్ని ఎక్కడ చేజార్చుకుంటామేమో అని అనవసరపు అబద్ధపు ఆరోపణలతో ఒక బీసీ యాదవ బిడ్డను రౌడీగా ప్రచారం చేస్తున్నారు. పార్టీలపరంగా అభివృద్ధి పరంగా ఎదుర్కోవడం చేతకాక బీసీలను, యాదవులను కావాలని దురుద్దేశంతో అవమానించడం ఇది ప్రతిపక్షాల అహంకారాలకు నిదర్శనమని, చాలా దురదృష్టమని వ్యాఖ్యానించారు. వివిధ పార్టీలలో ఉన్న యాదవులు రాజకీయాలను పక్కకు పెట్టి ఐకమత్యంతో నవీన్



యాదవ్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదని, ప్రతిపక్షాల పార్టీలలో ఉన్న యాదవ బిడ్డలు నవీన్ యాదవ్ ను దూషించే ప్రయత్నాలను అడ్డగించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి యశ్వంత్ చారి, హేమంత్ అజ్జు, మెరియా, డేగల రాజు యాదవ్, సోషల్ మీడియా ఇంచార్జి నక్క మహేష్, తేలు పద్మ,ఇల్లందు నియోజకవర్గ అఖిలభారత యాదవ మహాసభ జిల్లా నాయకులు పుట్ట ఉపేందర్, జన్నారం మండల అఖిలభారత యాదవ మహాసభ నాయకులు వరదబోయిన నరసింహారావు, చిలకల వెంకటేశ్వర్లు యాదవ్, మల్లికార్జున రావు యాదవ్, రామకృష్ణ, బన్నీ యాదవ్, చెన్ను వెంకటరమణ, పల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ వద్ది రవిచంద్ర



**ఖమ్మం, అక్టోబర్31(నినాదం):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు కాబోయే వధూవరులు అన్వేష్ -విధితలకు తమ ఆశీస్సులు అందజేశారు.ఖమ్మం వాస్తవ్యులు, సీనియర్ జర్నలిస్ట్ ఆకుతోట ఆదినారాయణ-అరుణకుమారి దంపతుల జ్యేష్ఠ కుమారుడు అన్వేష్ హైదరాబాద్ మియాపూర్ వాస్తవ్యులు ఎద్దుల సునీల్ కుమార్ రెడ్డి -భారతీరెడ్డి దంపతుల కుమార్తె విధితల నిశ్చితార్థ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది.మియాపూర్ శుభమ్ సెలబ్రేషన్స్ హాలులో ఏర్పాటు చేసిన ఈ వేడకకు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు హాజరై అక్షింతలు వేసి,పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులు అన్వేష్-విధితలను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు ఆదినారాయణ-అరుణకుమారి,సునీల్ కుమార్ రెడ్డి -భారతీరెడ్డి, వారి కుటుంబ సభ్యులకు రవిచంద్ర-విజయలక్ష్మీలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్



**మహాదేవపూర్ అక్టోబర్ 31 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామ శివారులో గంజాయి సేవించి విక్రయించే ముగ్గురిని అరెస్టు చేసినట్లు మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన దెబ్బ రాజ్ కుమార్, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన శీలం పూర్ణచందర్, మహాదేవపూర్ కు చెందిన కూనరాపు రంజిత్ కుమార్ లు ఎడపల్లి గ్రామ శివారులో అనుమానాస్పదంగా బైక్ పై కనిపించారని పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకుని విచారించగా గంజాయి సేవిస్తున్నామని ఒప్పుకున్నారని, జల్సాల కు అలవాటు పడి గంజాయి తాగడం ద్వారా స్నేహితులుగా మారి గంజాయి ని తాము సేవించడమే కాకుండా గంజాయి అలవాటు ఉన్న వ్యక్తులకు అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారని వివరించారు. నిందితుల వద్ద నుండి 150 గ్రాముల గంజాయిని ఒక బైకును స్వాధీనం చేసుకున్నట్లు కాగా మరొ నిందితుడు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. నిందితులను పట్టుకున్న ఐడి పార్టీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుళ్లు కిరణ్, విజయ్, అనంత్, రాజులను ఈ సందర్భంగా సిఐ అభినందించారు. యువత గంజాయి మరు ఇతర చెడు వ్యసనాలకు వెళ్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

విద్యారంగంలో మంచి మార్పు అంటే ఇదేనా

విద్యారంగానికి అరకోర నిధులా ?

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 31 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఏబీవీపీ నాయకులు విద్యార్థులు ముట్టడించారు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతారా అంటూ నినాదాలతో హోరెత్తించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు మాట్లాడుతూ విద్యారంగంలో మంచి మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13 శాతం నిధులు కేటాయిస్తుంటే మన తెలంగాణ రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రం లో 90 శాతం మంది విద్యార్థులు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరూ ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్న వారే అన్నారు . ఈ ప్రభుత్వం సుమారు 8600 కోట్ల నిధులు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల వద్ద నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని, విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యా సంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలందరూ ఈ స్కాలర్షిప్ విషయంలో స్పందించాలని కోరారు గురుకులాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 22 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించిన ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదన్నారు, ఈ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ ప్రతి రోజు చాలా ప్రాంతలో జరుగుతుంది ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే లేకపోవడంతో పీఏ కు వినతిపత్రం ఇచ్చి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా భరత్ కన్వీనర్ రమేష్ ,నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి మల్లేష్ యాదవ్, శివ , మహేష్, విష్ణు, భరత్, వినయ్, భీమయ్య, చరణ్, డానియల్, జీవన్, జిల్లా గర్ల్స్ ఇంచార్జ్ కీర్తన, లావణ్య, స్వాతి, అబిత ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

## సభ ఘనంగా నివాళులర్పించిన అక్షర మహిళా మండలి



**మణుగూరు అక్టోబర్31 (నినాదం):** ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మణుగూరు మండలంలో రేణుక చౌదరి అక్షర మహిళా మండలి కార్యాలయంలో వర్ధంతి సభలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ వర్ధంతి సభలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురజాల గోపి ఆదేశాల మేరకు రేణుక అక్షరం మహిళా మండలి పూనెం సరోజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మహిళా మండలి సభ్యులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. దేశంలో ఆమె చేసిన సేవలను స్మరించుకుంటూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా పూనెం సరోజ మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశ ఆత్మగౌరం కోసం ఆమె జీవితాన్ని ప్రాణత్యాగం చేశారని ఆమె పేర్కొన్నారు. దేశంలో మహిళ సాధికారతకు మార్గదర్శకురాలుగా ఉంటూ పేద బడుగు వర్గ అట్టడుగున ఉన్న గిరిజనులను బలోపేతం చేసిన నాయకురాలు ఇందిరాగాంధీని ఆమె పేర్కొన్నారు. గిరిజనులలో రిజర్వేషన్ కల్పించిన ఘనత ఇందిరా గాంధీకే దక్కిందని ఆమె పేర్కొన్నారు. దేశ ప్రధానమంత్రిగా ఉంటూ ఆమె ఎంతో ధైర్యసహసాలు చేస్తూ కఠోర నిర్ణయాలు తీసుకొనటంలో ఆమెకు ఆమె చాటి అని ఆమె అన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పంచవర్ష ప్రణాళికను మహిళా రిజర్వేషన్లను కల్పించిన ఘనత కూడా ఇందిరా గాంధీ దేనిని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళ మండల అధ్యక్షురాలు పూణ్యం సరోజ సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎండి షబాను, కోరి శ్యామల దేరంగుల సుజాత రెడ్డి బోయిన రేణుక రెడ్డి బోయిన రేణుక కన్నాపురం వసంత కన్నాపురం శైలజ ఎండి షరీఫ్ మాధవరెడ్డి వెంకటాచారి డాకురు సౌజన్య పాల్గొన్నారు.

## దేశ సమగ్రత ఐక్యతకు సర్దార్ పటేల్ కృషి స్లాగనీయం

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 31 (నినాదం) :** దేశ సమగ్రత ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి స్లాగనీయమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్దార్ పటేల్ 1875 అక్టోబర్ 31న గుజరాత్ రాష్ట్రంలోని నాడియాడు గ్రామంలో జన్మించారని, పటేల్ న్యాయవృత్తిలో ఉన్నప్పటికీ మాత్మ గాంధీ స్ఫూర్తితో దేశ స్వాతంత్ర ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. దేశ ఉప ప్రధానిగా, హోం శాఖ మంత్రిగా అప్పట్లో పనిచేసిన పటేల్ 560 కు పైచిలుకు సంస్థానాలను భారత యూనియన్ లో విలనం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించాడని అన్నారు. ఉక్కుమనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతకు మూల స్తంభంగా నిలిచాడని చెప్పారు.భారత ఐక్యతకు పునాది వేసిన ఉక్కుమనిషిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను దేశం గర్వించే విధంగ జరుపుకుంటున్నారని చెప్పారు. ముఖ్యంగా గుజరాత్ రాష్ట్రంలోని నర్మదా నది ఒడ్డున ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 182 మీటర్ల విగ్రహాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2018 అక్టోబర్ 31న ఆయన జయంతి వేడుకల సందర్భంగా భారీ విగ్రహాన్ని ఆవిష్కరించడం విశేషమని అన్నారు. గుజరాత్ రాష్ట్రంలోని నర్మదా నది ఒడ్డున నిర్మించిన ఆయన భారీ విగ్రహానికి 250 మంది ఇంజనీర్లతో పాటు 3400 మంది కార్మికులు 33 నెలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ భారీ విగ్రహాన్ని నిర్మించిన విషయం గుర్తు చేశారు. అక్టోబర్ 31 సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం దేశంలోని మారుమూల ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు, జిల్లా కేంద్రాలు, రాష్ట్రాలలో దేశం యావత్ గర్వించే విధంగా ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సర్దార్ పటేల్ బర్తడే వేడుకలు నిర్వహించుకోవడం గొప్ప విశేషమని ఆయన అన్నారు

## నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే సహాయం చేయాలి

ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన అధిక నష్టం

బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్



**భీమదేవరపల్లి అక్టోబర్ 31 (నినాదం) :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలో బిజెపి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ వాతావరణ అధికారులు ముందస్తు సూచనలు సరిగ్గా లేకపోవడం వలన ఎక్కడికో వెళ్తదని చెప్పిన అధికారులు తుఫాన్ వరంగల్ కు వచ్చి భీమదేవరపల్లి మండలంలో అత్యధికంగా వర్షా ప్రభావం నమోదయి అతలాకుతలం చేసింది. ఇప్పటివరకు కూడా కనీసం పట్టించుకోని అధికారులు ఎప్పటికి చూడని నష్టం రైతులు కల్లారా చూశారు వారికి ఎంత ఆర్థిక సహాయం చేసిన తీరని అన్యాయం జరిగింది. మనుషులు పశువులు ఇండ్లు రోడ్లు పంటలు అనే వ్యత్యాసం లేకుండా అన్యక్రాంతం అయ్యాయి.ప్రజా ప్రభుత్వం రైతులే ముఖ్యమని గొప్పలు చెప్పడం తప్ప ప్రభుత్వం తక్షణమే సహాయం చేసి రైతులను ఆదుకుందా. రేపు మాపు అని రుణమాఫీ లాగా రైతుబంధు లాగా ఇతర ప్రకటించిన స్కీముల లాగానే వీరికి కూడా అన్యాయం చేయొద్దని, గతంలో రైతులకు చేసిన అన్యాయానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వంను ప్రజలు రైతులు వారిని పక్కకు పెట్టి మిమ్మల్ని ఎన్నుకుంటే మీరు కూడా ఇలా చేస్తే రాబోయే కాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం అని తెలిపినారు. ఇప్పటివరకు ఇప్పటికైనా జూబ్లీహిల్స్ ఎన్నికల మీద ఉన్న ప్రేమ భీమదేవరపల్లి మండల రైతులు ప్రజలు ఓటు వేసి గెలిపించిన వారి మీద లేకుండా పోయింది. తక్షణ సాయం క్రింద 10 కోట్లు అందించకపోతే రాబోయే రోజులలో మిమ్ములను అడ్డుకోవడం ఖాయమని భారతీయ జనతా పార్టీ మండల పక్షాన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గండుసారయ్య, దొంగల వేణు, పోడేటి బిక్షపతి, మ్యకల రాజు, బొజ్జపురి పృథ్వీరాజ్, కొదురుపాక విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడులను రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసన్న

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 31 (నినాదం) కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం తెచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసన్న డిమాండ్ చేశారు. వనపర్తి స్నేహ ఫుట్పాత్ వర్కర్స్ కేంద్రం ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవం వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని మాసన్న ఆవిష్కరించి మాట్లాడారు. గతంలో కార్మికులు రోజుకు 16 గంటల నుంచి 18 గంటలు పనిచేసే వారని, ఏఐటీయూసీ పోరాటం ఫలితంగా పని దినం ఎనిమిది గంటలకు తగ్గించారన్నారు. లేబర్ కోడ్ల అమలులో భాగంగా కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మెహక్కును హరించే కుట్ర చేస్తున్నారని, పని దినం 12 గంటలకు పెంచుతున్నారన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని పోరాడుతున్న చలనం లేదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన అమలు కావటం లేదన్నారు. స్వాతంత్రానికి ముందే ఏర్పడిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని, కార్మికుల పక్షాన 106 ఏళ్ళుగా పోరాడుతూ వస్తుందని, ఇంత ఘన చరిత్ర మరే యూనియన్ కు లేదన్నారు. కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ పోరాడని అంశం లేదని, లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరడాల్సిన అవసరం ఉందన్నారు. కనీస వేతనం కోసం ఏఐటీయూసీలో చేరి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, నేతలు ఎర్రకుర్మయ్య, చిన్న కుర్మయ్య, శాంతన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## విచారణ ఖైదీల కుటుంబ సభ్యుల అభిప్రాయాలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచన



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 31 (నినాదం) :** ఆర్థిక స్తోమత లేని కారణంగా హామీ పత్రం డబ్బులు చెల్లించలేని విచారణ ఖైదీల బెయిల్ విషయంలో వారి కుటుంబ సభ్యుల అభిప్రాయాలు సైతం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.శుక్రవారం జిల్లా స్థాయి సాధికార కమిటీ వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం కాగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తన క్యాంపు కార్యాలయంలో హాజరయ్యారు. మిగిలిన కమిటి సభ్యులలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజనీ, మహబూబ్ నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్ రవి కుమార్ తమ తమ కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ రోజు విచారణలో నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖైదీలకు బెయిలు లభించినప్పటికి ఆర్థిక స్తోమత లేని కారణంగా హామీ పత్రం ఇవ్వలేని (7) మంది ఖైదీలపై జిల్లా స్థాయి కమిటిలో చర్చించారు. కలెక్టర్ మాట్లాడు తూ కొంతమం ది ఖైదీలకు వారి కుటుంబ సభ్యులు స్యూరిటీ ఇచ్చేందుకు ముందుకు రావడం లేదని రిమా ర్కులో నమోదు చేస్తున్నారని, అలాంటి వారి కుటుంబ సభ్యులను సైతం కమిటి ముందుకు పిలిచి అభిప్రాయాలు తీసుకోవాల్సి ఉంటుందని జైలర్ కు సూచించారు.సాధికార కమిటి ద్వారా ఎవరికైతే హామీ పత్రం డబ్బులు మాఫీ చేసి జైలు నుండి విడుదలకు అనుమతించడం జరుగుతుందో అలాంటి వారిని విడుదలకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గౌతమ్ మోడల్ స్కూల్లో లిఫ్ట్ ప్రమాదం





ఏడుగురు టీచర్లకు గాయాలు ఆసుపత్రిలో చికిత్స.

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (నినాదం) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లో నిర్వహించబడుతున్న గౌతమ్ మోడల్ స్కూల్లో లిఫ్ట్ ప్రమాదం ఏర్పడి ఏడుగురు టీచర్లకు గాయాలైనాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు టీచర్లు శ్రావణి, రజిత, దీపిక, ప్రతిషా, రజిని, నాగశ్రీ, లక్ష్మీదుర్గలకు గాయాలయ్యాయి. ఘటన మధ్యాహ్నం పాఠశాల వదిలే సమయం అయింది. వెంటనే స్పందించిన పాఠశాల మ్యానేజ్మెంట్ ప్రగతి నగర్ లోని పీపుల్స్ ఆసుపత్రికి తరలించారు. వీరికి బోన్ ఫ్రాక్చర్ జరిగిందని వైద్యులు నిర్ధారించి కావలసిన వైద్యం అందిస్తున్నారు. మొదటి అంతస్తు నుండి లిఫ్ట్ గ్రౌండ్ ఫ్లోర్ పై పడడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా జరిగిందని, అదే మూడు నాలుగు అంతస్తుల నుండి లిఫ్ట్ జారీ ఉండి ఉంటే ప్రాణాలు పోయేవని నిపుణులు సూచించారు. అలాగే టీచర్ల స్థానంలో విద్యార్థులు ఉండి ఉంటే ఘోరం జరిగేదని స్థానికులు తెలిపారు.వివిధ స్కూల్ మ్యానేజ్మెంట్లు సైతం లిఫ్టులు ఫిట్నెస్ చెక్ చేసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.

## శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించిన ఈటెల

**జమ్మికుంట, అక్టోబర్31(నినాదం) :** వంగర గురుకుల పాఠశాలలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న హుజరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత కుటుంబాన్ని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ శుక్రవారం పరామర్శించారు. శ్రీ వర్షిత చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారి తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని కల్పించారు. శ్రీ వర్షిత మృతి బాధాకరమని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుందని విద్యార్థులు హాస్టల్లో ఉండడానికి భయపడుతున్నారని అన్నారు. శ్రీ వర్షిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**చింతపల్లి, అక్టోబర్ 31 ( నినాదం):** మండలంలోని రాజ్యా నాయక్ తండా సమీపంలో హైద్రాబాద్ బినాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై ఒక గుర్తు తెలియని వ్యక్తి నడుచుకుంటూ వెళుతుండగా శుక్రవారంగుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు. మృతుడు 40 నుంచి 45 సంవత్సరాల వయసు కలిగిచామన ఛాయ శరీర రంగు, తెల్లటి గుబురు గడ్డం కలిగి నల్లటి జుట్టు తో వున్నాడని ఆయన తెలిపారు.తెలుపు రంగు షర్ట్ పై నల్లటి గీతలతో డిజైన్ కలిగిన ఫుల్ హ్యాండ్ షర్ట్ ధరించి లోపల బ్లూ రంగు టీ షర్ట్ ,బ్లూ రంగు ఫార్మల్ పాంట్ ధరించినాడని చెప్పారు.వివరాలు తెలిసిన వారు పోలీసు స్టేషన్ కు ఈ ఫోన్ నంబర్లకు (8712670230, 8712675858 ) ఫోన్ చేయాలని ఎస్ ఐ. తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## జాగృతిలో చేరిన నల్ల శ్రీకాంత్ జాంభవ్



**చింతపల్లి, అక్టోబర్ 31 (నినాదం):** దేవరకొండ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల శ్రీకాంత్ జాంబవ జాగృతి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పలె నిషాల ఆధ్వర్యంలో జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో శుక్రవారం జాగృతి లో చేరారు. ఈ సందర్భంగా జాగృతి కండువా కప్పి నల్ల శ్రీకాంత్ జాంభవ్ ను పార్టీ లోకి ఆమె ఆహ్వానించారు. నల్ల శ్రీకాంత్‌తో పాటు తరుణ్ చారి , కుంభం అనిల్ గౌడ్, రామావత్ పవన్ నాయక్, రాజు, శివ, గణేష్, సాయి, రాజేష్, లు చేరారు.

## అరుణాచలం గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులు

### నల్గొండ ఆర్ఎం కే.జాని రెడ్డి



**నల్గొండ ప్రతినిధి అక్టోబర్ 31(నినాదం):** కార్తీక పౌర్ణమి సందర్భంగా తమిళనాడు లోని అరుణాచల గిరి ప్రదర్శన కోసం నవంబర్ 3 వ తేది సాయంత్రం నల్గొండ రీజియన్ లో అన్ని డిపో ల నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఉమ్మడి నల్గొండ రీజినల్ మేనేజర్ కె.జాని రెడ్డి తెలిపారు. కార్తీక పౌర్ణమికి రద్దీని బట్టి ప్రత్యేక సర్వీసులు నడిపిస్తామని, అరుణాచలం వెళ్ళే భక్తులకు ఆంధ్రప్రదేశ్ లోని కాణిపాకం, తమిళనాడు లోని వేలూరు గోల్డెన్ టెంపుల్, దర్శనం కూడా ఉంటుందని తెలిపారు. వివరాలకు.9298008888 సమీప బస్ స్టేషన్ లలో సంప్రదించాలన్నారు

## దేశ యువతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శం




**నూతనకల్ అక్టోబర్ 31 (నినాదం):** మండల కేంద్రంలోని 2కే రన్ నిర్వహించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వారం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ ను ఎస్సై నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన కీలకపాత్ర పోషించారని వందలాది స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన అచంచలమైన కృషి ఆకుంఠిత దీక్ష ఎప్పటికీ మరువలేని అన్నారు. ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తుందని రన్ ఫర్ యూనిటీ ద్వారా సర్దార్ పటేల్ ఆశయాలను స్మరించుకుందామని కొనియాడారు. ఈనాటి కార్యక్రమంలో కానిస్టేబుల్ పవన్ కుమార్,జయరాం,శ్రీను,మనోజ్, సందీప్,వెంకటేశ్వర్లు,కార్తిక, త్రివేణి, చంద్రిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## సుప్రీంకోర్టు న్యాయాన్ని పరిశీలించడం అభినందనీయం

### ఎన్‌బి ఎంఐ న్యాయవాది రవి రాజ్ రాథోడ్



**కీసర, అక్టోబర్ 31, (నినాదం):** ప్రజాసామ్య సంక్షేమ రాజ్యమైన భారత దేశంలో వ్యక్తికి జీవించే ప్రాథమిక హక్కును మన భారత రాజ్యంగం కల్పించిందని పేర్కొన్నారు. చేయని నేరానికి శిక్షకు గురైతే బాధితులకు నష్టపరిహారం చెల్లించే అంశాన్ని సుప్రీం కోర్టు పరిశీలించడం అభినందనీయని న్యాయవాది రవి రాజ్ రాథోడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కీసర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశంలో పౌరులకు ఎప్పుడైనా నష్టం, కష్టం, బాధలు, అగౌరవాలు కల్గినప్పుడు, నష్టాన్ని తీర్చుకునే, నష్ట పరిహారాలను కల్పించిన వ్యవస్థలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న భీమ్ భరత్



**చేవెళ్ల అక్టోబర్ 31(నినాదం):** చేవెళ్ల నియోజక వర్గం మొయినాబాద్, మండల పరిధిలో ని అజీజ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవం లో చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ పాల్గొన్నారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, నరేందర్ శ్రీపాల్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక 4 కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**రద్దు చేసిన 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి**

**ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు**

**ఎమ్. డీ యూసుఫ్ డిమాండ్**






**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (నినాదం):** ఏఐటీయూసీ 106వ ఆవిర్భావదినోత్సవ సందర్భంగా జరిగిన పతా కావిష్కరణలు,ఊరేగింపు కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. డీ యూసుఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 వ సంవత్సరం లో ఆవిర్భావించిన తర్వాతనే కార్మిక చట్టాలు వచ్చాయనీ, 1921 లో ఫ్యాక్టరీస్ యాక్ట్ కు సవరణలు చేయించు కున్నామన్నారు. 1923 లో కార్మిక నష్ట పరిహార చట్టం,1926లో ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ యాక్ట్, 1936లో వేతనాలచెల్లింపు చట్టం, 1946 లో ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్(స్టాండింగ్ ఆర్డర్స్) చట్టం, 1947 లో పారిశ్రామిక వివాదాల చట్టాలను బ్రిటిష్ వారి హయాంలోనే భారత కార్మికులకు ఏకైక సంఘం గా ఏఐటీయూసీ నిర్వహించిన పోరాటాల ద్వారా సాధించుకున్నామని యూసఫ్ పేర్కొన్నారు. బ్రిటిష్ హయాంలోనే 8గంటల పని దీన్నాన్ని సాధించుకున్నామని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏర్పడిన సంఘాలను కలుపుకొని మొత్తంగా 44చట్టాలను సాధించుకున్నట్లు తెలిపారు. ఈ చట్టాలను ఇంకా మెరుగు పర్చుకోవాలని, అసంఘటిత కార్మికులకు చట్టాలు కావాలని పోరాటాలు నిర్వహిస్తుంటే, కేంద్రంలో పాలన చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ప్రభుత్వం, వ్యాపారాలు సులభంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా నడవాలంటే కార్మిక చట్టాలు అడ్డంగా ఉన్నాయని 44కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా వ్యాపారస్తులకు అనుకూలంగా 4లేబర్ కోడ్ లను తెచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కోడ్ లు అమలైతే యూనియన్ పెట్టుకునే అవకాశం కోల్పోవాల్సి వస్తుందని వాపోయారు. ఈ విధానాలతో భవిష్యత్తులో పర్మినెంట్ ఉద్యోగాలు వుండవని కాలపరిమితితో కూడుకున్న ఉద్యోగాలకు అనుమతి ఇస్తారన్నారు. యాజమాన్యాలు కార్మికులతో పన్నెండు గంటలు పని చేయించుకోవచ్చు. యూనియన్ లను గుర్తించాల్సిన అవసరం లేకుండా నిబంధనలు ఉన్నాయి. యూనియన్ గుర్తింపు పొందాలంటే 52% సభ్యత్వం ఉండాలి. ఇలాంటి అనేక కార్మిక వ్యతిరేక నిబంధనలతో కోడ్ లు ఉన్నాయి. ఈ కార్మిక వ్యతిరేక కోడ్ లను రద్దు చేసి, రద్దు చేసి 44 కార్మిక చట్టాలను పునరుద్దరిచాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తూ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కాంట్రాక్ట్ లేబర్ విధానాలను రద్దు చేసి ఈ విధానం లో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుందన్నారు.18 సంవత్సరాలనుండి పని చేస్తున్న కార్మికులకు స్టిక్కర్లు, కనీస వేతనాలు అమలుఅమలుకు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటీత రంగంలో పని చేస్తున్న హమాలీ, ఆటో, హకార్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ ను వెంటనే ఆపాలని, ఎల్. ఐసి సొమ్మును అదాని కి దారాదత్తం చేయటన్ని ఖండించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె. స్వామి, ఉపాధ్యక్షులు ఇ. ఉమామహేష్ ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్, నియోజకవర్గం అధ్యక్షులు వి. హరినాధరావు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కనీస వేతన జి. ఓ లను విడుదల చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఇ. ఎస్. ఐ., పి. యఫ్. చట్టాలను సక్రమంగా అమలు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు కార్డుల పంపిణీలో జాప్యం జరగకుండా చూడాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని వాపోయారు. ప్రభుత్వ ఉద్యోగుల కొత్త పెన్షన్ విధాన్నాన్ని రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ రోజు నిర్వహించిన ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జీడిమెట్ల ఈ.ఎస్.ఐ ఆసుపత్రి ఆవరణలో, ఉషోదయ టవర్స్ ఎదురుగా గల హమాలీ అడ్డా వద్ద, జీడిమెట్ల ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. డీ. యూసుఫ్ పతకాలను ఆవిష్కరించారు. ఆర్. టీ. సీ. డిపో వద్ద జిల్లా అధ్యక్షులు కె. స్వామి, గుట్ట యార్డ్, ఐ.డీ.పీ. ఎల్ ఆటో అడ్డా వద్ద జిల్లా ఉపాధ్యక్షులు ఇ. ఉమా మహేష్, జగత్ గిరి గుట్టలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రత్నం, రంగారెడ్డి నగర్ భవన నిర్మాణ అడ్డా మరియు గాంధీ నగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్, శ్రీనివాస్ నగర్, హమాలీ అడ్డా 3, మున్సిపల్ కార్యాలయం వద్ద నియోజకవర్గం అధ్యక్షులు వి. హరినాధ రావు, ప్రీమియర్ అలయిస్ కంపెనీ వద్ద దేవేందర్ ప్రసాద్, జి. ఆర్. పవర్ స్విచ్ గేర్ కంపెనీ వద్ద రమేష్ రెడ్డిలు పతాకవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్. నర్సింహా రెడ్డి, హమాలీ యూనియన్ నాయకులు సుంకి రెడ్డి, సీ. నర్సింలు, కె. మహేష్, బి నాగయ్య, బి. కనకయ్య, భవన నిర్మాణ సంఘం నాయకులు సామ్యూయెల్, టీ. కమల పాల్గొన్నారు.

# అందమైన పార్క్‌లో (అడ్డగోలు) పాలిటిక్స్







- **కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌లో కొందరి ఓవర్ యాక్షన్స్..**
- **ఇబ్బందులు పడుతున్న వాకర్స్. సీనియర్ సిటిజన్స్**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్31,(నినాదం):** మల్కాజిగిరి సర్కిల్ గీతానగర్ పార్క్ అందమైంది ఆహ్లాదం పంచేదిగా పేరుంది. ఉదయం సాయంత్రం ఎంతో మంది తమ ఆరోగ్యం కోసం వందల సంఖ్యలో వాకింగ్ వస్తారు. పార్కు చుట్టూర చెట్లు, మొక్కలతో చక్కటి గాలిని అందిస్తూ అందరిని ఆకర్షిస్తుంది గీతా నగర్ పార్కు.. ప్రశాంతత కోసం చుట్టుపక్కల అనేక మంది తమ పిల్లలతో కలిసి వస్తారు. మహిళలు సీనియర్ సిటిజన్స్ కు అనుకూలంగా బాత్ రూమ్స్ ఉండటంతో ఎంతో మంది పార్కులో ఆట పాటలతో కాలక్షేపం చేస్తూ మంచి ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇటువంటి చోట కొందరు స్వేచ్ఛకు సంతోషాలకు విఘాతం కలిగిస్తున్నారు. గీతా నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యుల మద్య కొన సాగుతున్న ఆదిపత్య సమస్యలు పార్కుకు వచ్చే వారికి తల నొప్పిగా మారింది. పార్కులో మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయకపోగా సమస్యలు సృష్టిస్తున్నారని వాకర్స్ సభ్యులు వాపోతున్నారు. కాలనీ వెల్ఫేర్ సభ్యులు రెండు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలతో ఏండ్ల తరబడిగా గొడవలు పడుతున్నారు. పార్కు పై ఎవరికి వారు ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తున్నారు. అక్కడ ఉన్న సౌకర్యాలపై పెత్తనం చెలాయిస్తూ సమస్యలకు కారణమైతున్నారనే ఆరోణలు వస్తున్నాయి. ఒక వర్గం పార్కులో సమస్యలు సృష్టించి పెడితే మరో వర్గం ఏకంగా బాత్ రూమ్ లకు తాళాలు వేసుకున్నారు. వీరు బౌషత్ తో పార్కుకు తాళాలు వేసుకున్నా ఆశ్చర్యం లేదు అనే మాటలు వస్తున్నాయి. ఇటువంటి పనులతో ఆరోగ్యం కోసం నిత్యం పార్కును ఆశ్రయించే వాకర్స్, సీనియర్ సిటిజన్స్, మహిళలకు ఇబ్బందిగా మారింది. కాలనీ అసోసియేషన్ సభ్యుల మధ్య సమస్యలు ఉంటే.. పార్కులో బాత్ రూమ్ లకు తాళాలు వేయటం ఏమిటి.? అని ప్రశ్నిస్తున్నారు.. దీనిపై జీహెచ్ ఎంసి అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాకర్స్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ కోరుతున్నారు.

# స్త్రీ శక్తికి నిదర్శనం ఇందిరమ్మ

**• వి.జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం):** స్త్రీ శక్తికి నిదర్శనం ఇందిరమ్మ అని, ఆమె ధైర్య, సాహసాలకు నిలువెత్తు రూపం అని, విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిన దార్శనికురాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని శిల్పారామం వద్ద ఉన్న ఇందిర గాంధీ విగ్రహానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి వి.జగదీశ్వర్ గౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా రేవంతన్న నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణలోని మారుమూల పల్లెల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిలువ నీడనిచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, భారతదేశపు కీర్తిని నలుమూలల చాటి చెప్పిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని, అన్నారు. వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని శక్తివంతమైన మహిళా నేతగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ దేశానికి చేసిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులే కాదు నేటి తరం నాయకులకు కూడా స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ప్రసాద్, మన్నేపల్లి సాంబశివ రావు, పట్వారీ శశిధర్, మిరియాల ప్రీతం, మహేష్, సాజిద్, రంగారెడ్డి జిల్లా డిసిసి జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్, రమేష్, చెన్నయ్య సాగర్, నయీం, కృష్ణ నాయక్, కేశవులు, రాంచందర్ గౌడ్, రవి కుమార్, సుధాకర్ ముదిరాజ్, శైలేష్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, అనిత, వెంకటేష్, వాసు, రమణారెడ్డి, శ్రీను నాయక్, రిజ్వాన్, జలీల్, రిజ్వాన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం



**మహేశ్వరం, అక్టోబర్ 31 (నినాదం):** మహేశ్వరం మండలం మంకల్ పారిశ్రామిక ప్రాంతంలో ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు అధ్యక్షత తన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్ హాజరై మాట్లాడుతూ.. ఏఐటియుసి 1920 అక్టోబర్ 31న బాంబే మహానగరంలో లాలాజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, నారాయణమల్హర్, జోషి,దివాన్ చవాన్ లాల్, జోసఫ్, బాపిస్ట్ వీరి నాయకత్వన భారతదేశంలో ఏఐటియుసి స్థాపించబడిందని అన్నారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ దేశ స్వతంత్ర పోరాటాల్లోనూ అనేక సంస్థల్లో జరిగిన పోరాటంలోనూ కార్మికులకాన్ని ఏకం చేసి కదిలించింది. 106 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో శ్రామిక వర్గానికి ఏఐటియుసి భరోసాగా నిలిచిందని అన్నారు. కార్మికుల పక్షాన ఏఐటియుసి చేపట్టిన పోరాట ఉద్యమాలతోనే అనేక హక్కులు సాధించబడ్డాయి అని కార్మిక శ్రేయస్సు కోసం స్వతంత్రం కోసం ఈరోచిత పోరాటాలు సాగించిన చరిత్ర ఈ సంఘానికి మాత్రమే ఉంది. రోజుకు 20 గంటల పని నీ ఎనిమిది గంటలకు తగ్గించాలని వారంలో ఒకరోజు సెలవు దినంగా ప్రకటించాలని పోరాటం చేసింది ఏఐటియుసి, అమెరికా చికాగో నగరంలో చిందించిన ఎర్రటి రక్తం వచ్చింది ఈ ఎర్ర జెండా, ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని పిలుపునిచ్చింది. కార్మిక హక్కుల సాధనకు అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన సంఘం భారతదేశంలోనే మొట్టమొదటి సంఘం ఏఐటియుసి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో,ప్రైవేటు రంగ సంస్థలలో కార్మికుల హక్కులకై పోరాటం చేసింది అని అన్నారు. నేడు పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలని ప్రవేట్ వాళ్ళకు దారాదత్తం చేస్తూ అనేక త్యాగాలతో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాసే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం ప్రతి కార్మికుడి పై ఉందని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక హక్కులు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, అసంఘటిత కార్మికుల భద్రత సామాజిక న్యాయం కోసం కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా పోరాడుతూ పాలకుల అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమ బాట చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు పి దేవేందర్ గౌడ్, వైట్ క్లిప్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ యాదగిరి, బ్రహ్మచారి , శివ నరసింహ సాయి కిషోర్ సుందరయ్య పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలో ముందుకు సాగాలి

### తొగుట సీఐ లతీఫ్



**సిద్దిపేట (నినాదం) :** దేశానికి వెన్నుముక యువత అని, వారు సన్మార్గంలో నడిచినప్పుడే దేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉంటుందని తొగుట సీఐ లతీఫ్ పేర్కొన్నారు. దేశ తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవంను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తొగుటలో పోలీస్ సిబ్బంది యువతతో కలిసి 2కే రన్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి రాంపూర్ దేవాలయం వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పై మద్యం, అశ్లీల సినిమాలు, సోషల్ మీడియా, ఆన్ లైన్ గేమ్స్, డ్రగ్స్ చాలా ప్రభావం చూపుతున్నాయని, వాటి నుంచి బయటపడి వారి బంగారు భవిష్యత్తు కోసం ముందుకు సాగాలన్నారు. 90 శాతం రోడ్డు ప్రమాదాలు మద్యం సేవించడం వల్లనే జరుగుతున్నాయని, మైనర్లు వాహనం నడిపినా, మద్యం సేవించి వాహనం నడిపినా, డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా, వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకున్నా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి మహా పురుషులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తొగుట ఎస్సై రవి కాంతారావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ బొడ్డు నరసింహులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య

### పాఠశాల చైర్మన్ డాక్టర్. జి.టి విజయకృష్ణ



**పటాన్ చెరు. అక్టోబర్. 31(నినాదం):** విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో బీరంగూడ నుండి కృష్ణారెడ్డిపేట వెళ్లే రహదారిలో నర్రగూడెం చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన త్రిహ పాఠశాల నూతన బ్రాంచ్ ను పాఠశాల చైర్మన్ డాక్టర్ జి. టి. విజయ్ కృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. శుక్రవారం నాడు అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారి నర్రగూడెం చౌరస్తాలో ఏర్పాటుచేసిన నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం అనంతరం చైర్మన్ డాక్టర్ జిటి విజయకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో మా యొక్క నూతన రెండవ బ్రాంచ్ ని అమీన్పూర్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషకరమని కృష్ణారెడ్డి పేట పటేల్ గూడ అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల లో నివసించే అందరికీ అందుబాటులో ఉండే విధంగా మా యొక్క బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమమైన నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యమే మా యొక్క పాఠశాల లక్ష్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, సిబ్బంది, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సంస్కరణలు దేశానికి ఆదర్శం

### శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల అక్టోబర్ 31 (నినాదం):** ఇందిరా గాంధీ సంస్కరణలు దేశానికి ఆదర్శమని శాసనసభ్యుడు కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రం షాబాద్ చౌరస్తాలోని ఇందిరా గాంధీ విగ్రహాని, స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్య స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేపట్టిన సంస్కరణలు, విప్లవాత్మక నిర్ణయాలు దేశాభివృద్ధిలో ఆదర్శ నీయంగా నిలుస్తున్నాయన్నారు. పేదల పాలిట పెన్నిధిగా నిలిచిన మహావ్యక్తి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి ఏఎంసీ చైర్మన్ పెంటా గౌడ్ వైస్ చైర్మన్ బేగరి రాములు పడాల ప్రభాకర్ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ మద్దెల,ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

